# పట్టుబట్టారు... కొలువు కొట్టారు

● ఉన్నత ఉద్యోగం..
తొలి పోస్టింగ్ సొంతూరిలోనే

నాగుల రవితేజ రాజ్‌కుమార్

కోల్‌సిటీ, ఆగస్టు 8: చిన్నప్పటి నుంచి సర్కారు కొలువు చేయాలన్న తపన... ఆశయంతో అనుకున్నది సాధించారు. పట్టుబట్టి సర్కారు కొలువు పట్టారు. సొంతూరిలోనే ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి శభాష్ అనిపించుకున్నారు. గోదావరిఖని ఎల్‌బీ నగర్‌కు చెందిన ఐత రాజ్‌కుమార్, పవర్‌హౌస్ కాలనీకి చెందిన నాగుల రవితేజ గురువారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సీనియర్ అకౌంటెంట్లుగా ఉద్యోగాల్లో చేరారు. వీరిద్దరూ స్థానికులే కావడం విశేషం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్-2022లో నిర్వహించిన పరీక్షలో నెగ్గిన వీరికి తొలి పోస్టింగ్ రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ కాగా, వారు బాధ్యతలు స్వీకరించారు. సొంతూరిలోనే ఉద్యోగం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా, చిన్నప్పటి నుంచి ప్రభుత్వ ఉద్యోగం చేయాలన్న ఆశయంతో పట్టుదల, ఆత్మవిశ్వాసంతో చదివి ఉద్యోగాలు సాధించిన వీరికి మేయర్ బంగి అనిల్ కుమార్, కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ స్వీట్లు తినిపించి అభినందించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న వారితో ఎమ్మెల్యే విజయ రమణారావు

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఓదెల, ఆగస్టు 8: మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో 147 మందికి రూ. 36,79,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే సీహెచ్ విజయ రమణారావు గురువారం పంపిణీ చేశారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఓదెల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం మొక్కలు నాటారు. మండల కేంద్రంలోని శ్మశానవాటికలో బోరు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పెగడపల్లి-ఓదెల దేవస్థానం, పొత్కపల్లి-కాల్వశ్రీరాంపూర్ రహదారులను డబుల్ రోడ్లుగా చేయడానికి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ యాకన్న, ఎంపీడీఓ తిరుపతి, ఎంపీఓ షబ్బీర్ పాషా, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, నాయకులు బైరి రవిగౌడ్, చింతిరెడ్డి విజయేందర్‌రెడ్డి, గుండేటి ఐలయ్య, పిట్టల రవికుమార్, నిరంజన్‌రెడ్డి, బోడకుంట శంకర్, చొప్పరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా నియమాలు పాటించాలి

రామగిరి, ఆగస్టు 8: సింగరేణి ఉపరితల, భూగర్భ గనుల్లో విధి నిర్వహణలో భద్రతా నియమాలు తప్పక పాటించాలని సౌత్ సెంట్రల్ జోన్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మెకానికల్) సుధీర్ గణపతి రావు బైసరే అన్నారు. ఈ మేరకు సింగరేణి ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-2 ప్రాజెక్టును గురువారం సందర్శించారు. ముందుగా రామగుండం రీజియన్ సేఫ్టీ జీఎం కేహెచ్ ఎన్ గుప్తా, ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకర్ రావు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సమీక్ష సమావేశంలో భద్రతకు సంబంధించి పలు సలహాలు సూచనలు చేశారు. గనిలో పలికి వెళ్లి యంత్రాల పనితీరును, భద్రతా పరికరాల వినియోగంను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో భద్రత నియమాలు పాటిస్తూ సంబంధిత పరికరాలను తప్పక వాడాలని అన్నారు. ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆర్జీ-3 జీఎం జోక్యం చేసుకొని గనిలో చేపడుతున్న భద్రతా చర్యల గురించి ఆయనకు వివరించారు. వారి వెంట ఏరియా ఇంజనీరు శేఖర్ బాబు, పీఓ రాజేందర్, పీఈ ఎం.నాగరాజు, మేనేజర్ కేవీ రామారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి కమాన్ : మాట్లాడతున్న కలెక్టర్

పెద్దపల్లి, ఆగస్టు8: ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. పట్టణంలోని చీకురాయి రోడ్‌లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్, ఆరోగ్య మహిళ కార్యక్రమం అమలు, వైద్య పరీక్షల నిర్వహణ, రిఫరల్ కేసులు, అవుట్ పేషంట్ వంటి పలు అంశాల గురించి సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషంట్ రోగులకు అవసరమైన వైద్య పరీక్షలను తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ద్వారా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి స్వప్న, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**మౌలిక సదుపాయాలు కల్పించాలి**

జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనపై కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మంజూరైన అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన చివరి దశ పనులు వేగంగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యా సంస్థల్లో తాగునీటి సరఫరా, టాయిలెట్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. పీఆర్ఈఈ గిరీశ్ బాబు, ఆర్ అండ్‌బీ ఈఈ భావసింగ్ తదితరులు పాల్గొన్నారు.

**తహసీల్దార్ కార్యాలయం ప్రారంభం**

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 8: ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జడ్పీ కార్యాలయ భవనంలో తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ప్రారంభించారు. మెరుగైన సేవలు అందించేందుకు పాత భవనాన్ని ఖాళీ చేసి నూతన భవనంలోకి కార్యాయాలన్ని మార్చినట్లు తెలిపారు.

**మౌలిక సదుపాయాలు కల్పించాలి..**

పెద్దపల్లి కమాన్, ఆగస్టు 8 : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మౌలిక సదుపాయాలు కల్పించి, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు అనుకూలంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం, పెద్దపల్లి , సుల్తానాబాద్‌లోని పలు హాస్టళ్లను కలెక్టర్ తనిఖీ చేశారు. గ్రంథాలయ ప్రాంగణంలో నీరు నిల్వకుండా మట్టితో నింపాలన్నారు. పోటీల పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచాలన్నారు. పెద్దపల్లి, సుల్తానాబాద్‌లోని ఎస్సీ సంక్షేమ హాస్టళ్లను సందర్శించిన కలెక్టర్ అక్కడి సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ పలువురు అధికారులున్నారు.

## కళోత్సవాలను జయప్రదం చేయండి

జ్యోతినగర్, ఆగస్టు 8: ఈ నెల 10, 11తేదీల్లో ఎన్టీపీసీ ఈడీసీ ఆడిటోరియంలో తారా ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరుగు జాతీయస్థాయి కళోత్సవాలను జయప్రదం చేయాలని ఇప్టా జాతీయ సమితి నాయకులు కే స్వామి, ప్రముఖ కళాకారుడు దామెర శంకర్ పిలుపునిచ్చారు. గురువారం ఎన్టీపీసీలో వారు విలేకర్లతో మాట్లాడారు. అంతర్జాతీయంగా అనేక వేదికలపై వందలాది మంది కళాకారులను పరిచయడం చేసిన విభిన్న కళారూపాలను ప్రదర్శింపజేసిన సంస్థ తారా ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు సంకె రాజేష్ కళాకారునిగా, గోదావరిఖని నివాసిగా సింగరేణి ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేయడానికి నిర్వహిస్తున్న ఈ కళోత్సవాలు అభినందనీయమన్నారు. ఈ ఉత్సవాలకు వివిధ రాష్ట్రాల నుంచి కళా ప్రదర్శనలు, ఈ ప్రాంతం నుంచి కళ రంగంలో రాణిస్తున్న ప్రతిభవంతులను నల్ల వజ్రం అనే కీర్తి పురస్కారంతో సత్కరించనున్నట్లు తెలిపారు. ఇక్కడ మేకల శ్రీధర్ యాదవ్,ప్రముఖ కళాకారులు మేజిక్‌రాజా, దయా నర్సింగ్, చంద్రపాల్ ఉన్నారు.

# గర్భిణులు టిఫా కేంద్రాన్ని వినియోగించుకోవాలి

టిఫ్పా స్కానింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 8: జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన టిఫా స్కానింగ్ కేంద్రం సేవలను గర్భిణులు వినియోగించుకోవాలని డాక్టర్ శ్రీధర్ సూచించారు. దవాఖాన ఆవరణలో ఏర్పాటు చేసిన టిఫ్పా కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ దవాఖానకు వచ్చే ప్రజలకు స్కానింగ్ భారం పడకుండా ఉండేందుకు ఉచితంగా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో టిఫా స్కానింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని, జిల్లా ఇన్‌చార్జి అధికారి కర్ణన్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో టిఫా స్కానింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని వల్ల దవాఖానకు వచ్చే పేద, మధ్య తరగతి, సామాన్య వర్గాలకు ఉచితంగా టీఫ్పా స్కానింగ్ గర్భిణులకు ఎంతగానో ఉపయోగపడుతుందని , ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొవాలని సూచించారు. ఇక్కడ సీనియర్ డాక్టర్ మందల వాసుదేవారెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ రవీందర్, రేడియాలజి డాక్టర్ సుప్రీయ, డాక్టర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# జ్వరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టండి

పరామర్శిస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మారం, ఆగస్టు 8 : పత్తిపాకలో జ్వరాలు పూర్తిగా అదుపులోకి రాలేదని, వాటి నివారణకు కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన గ్రామంలో పర్యటించారు. జ్వరాల బారిన పడి కోలుకుంటున్న సింగిల్ విండో డైరెక్టర్ బద్దం రవీందర్‌రెడ్డితో పాటు పలువురు బాధితులను పరామర్శించారు. గ్రామస్తులతో మాట్లాడి, జ్వరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో విష జ్వరాలు ఆందోళనకరంగా ఉన్నాయని, ఇది వరకే డెంగ్యూతో ఒకరు మరణించారని గుర్తు చేశారు. ఇది వరకు వైద్య శిబిరం నిర్వహించినా జ్వరాలు అదుపులోకి రాకపోవడంతో బాధితుల్లో ఆందోళన నెలకొందని తెలిపారు. ఈ క్రమంలో కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి నిష్ణాతులైన వైద్యులతో మెగా వైద్య శిబిరం నిర్వహించాలని, మందులు అందజేయాలని కోరారు. ఈశ్వర్ వెంట ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్‌లు కోమటిరెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ గూడూరి లక్ష్మణ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, LAKKIREDDY DINARANI W/o.RAJENDER REDDY LAKKIREDDY, (Old name) R/o. H.No:3-1-16, Gambhiraopet (V & M), Rajanna Siricilla (Dist), I, have changed my name as LAKKIREDDY DEENARANI W/o. RAJENDER REDDY (New name)
NTZ-340091

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# సింబా.. హరితహారమే స్ఫూర్తి

● పర్యావరణ పరిరక్షణ కథాంశంతో సినిమా ● నేడు విడుదల

మాట్లాడుతున్న సీహెచ్ విజయ రమణారావు

ఓదెల, ఆగస్టు 8: ఆకుపచ్చని తెలంగాణే లక్ష్యంగా తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ చేపట్టిన హరితహారం ఎంతో సక్సెస్‌కాగా, ఇదే స్ఫూర్తి 'సింబా' సినిమాకు కథాంశంగా మారింది. కమర్షియల్ చిత్రంగా కాకుండా ప్రజల్లో పర్యావరణపై అవగాహన కల్పించడం కోసం పెద్దపల్లి జిల్లా ఓదెలకు చెందిన ప్రముఖ సినీ దర్శకుడు సంపత్ నంది, జీల కుంటకు చెందిన దాసరి రాజేందర్‌రెడ్డి నిర్మాతలుగా తెరకెక్కించారు. జీవకోటికి చెట్ల వలన కలిగే లాభాలు, భవిష్యత్‌లో ఆక్సిజన్‌కు పొంచి ఉన్న ముప్పును వివరిస్తూ.. ప్రజలను చైతన్య పరిచేలా సంపత్ నంది టీమ్ వర్క్స్, రాజ్ దాసరి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రముఖ తారగణం జగపతిబాబు, కన్నడంలో ప్రముఖ హీరోగా పేరు తెచ్చుకున్న వశిష్ఠ సింహ, ఇతర సినీ నటులతో షూట్ చేశారు. సినిమాను మూడేండ్ల క్రితమే షూటింగ్ పూర్తి చేసినప్పటికీ విడుదలలో కొంత ఆలస్యం జరిగింది. ఈ నెల 3వ తేదీన ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించగా, శుక్రవారం విడుదల కాబోతున్నది. కాగా, మూవీని డబ్బుల కోసం కాకుండా సమాజ హితం కోసం తీశామని, 'ది ఫారెస్ట్ మ్యాన్' ట్యాగ్ లైన్‌తో మానవ మేధస్సు సంబంధిత సైంటిఫిక్ థ్రిల్లర్‌గా మంచి మెసేజ్, విజువల్ వండర్‌గా అలరిస్తుందని నిర్మాత దాసరి రాజేందర్‌రెడ్డి తెలిపారు.

## సమస్యలు పరిష్కరించండి

జ్యోతినగర్(రామగుండం), ఆగస్టు 8: రామగుండంలోని 20వ డివిజన్‌లో స్ట్రీట్‌లైట్ల సమస్యను పరిష్కంచాలనికార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ మున్సిపల్ అధికారులను ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపల్ ఎలక్ట్రికల్ అధికారుల నిర్లక్ష్యంతో డివిజన్‌లోని భరత్‌నగర్, ఎస్టీ ఎస్సీ కాలనీ లు, శివాజీనగర్, రహమత్‌నగర్అంబేద్కర్‌నగర్,జీరోపాయింట్, మల్యాలపల్లిలో స్ట్రీట్ లైట్లు సరిగా వెలగడం లేదన్నారు. అధికారు లు స్పందించాలని, లేకపోతే శుక్రవారం మున్సిపల్ కా ర్యాలయం ధర్నా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

## రెండో విడుత దళిత బంధు విడుదల చేయాలి

రామగిరి, ఆగస్టు 8: గత ప్రభుత్వ హయాంలో రెండో విడత దళిత బంధు లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ ద్వారా పారదర్శకంగా ఎంపిక చేసిన తర్వాత ఎన్నికల కోడ్ మూలంగా నిలిచిపోయిందని, ఆ జాబితాను విడుదల చేసి లబ్ధిదారులకు వెంటనే మంజూరు చేయాలని దళిత బంధు మంథని డివిజన్ అధ్యక్షులు ఊట్ల శ్రీను, ఉపాధ్యక్షుడు ఆర్ల స్వామి, కోశాధికారి గద్దల శంకర్, తిరుపతిలు కోరారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌తో పాటు ఎస్సీ కార్పొరేషన్ ఈడీలకు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో లబ్ధిదారులు లక్ష్మి, మంగమ్మ, రాజలింగు, రామస్వామి, కనకయ్య, వెంకటేష్, కమలాకర్, నర్సన్న, నల్లాల లక్ష్మి, మల్లేష్, నర్సింగ్, దాసరి విష్ణు, ఐదు మండలాల దళిత బంధు సభ్యులు పాల్గొన్నారు.

## నాటిన మొక్కలను కాపాడాలి

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 8: మొక్కలను నాటడమే కాదని, వాటిని రక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్ అన్నారు. మండలంలోని సబ్బితం శివారులో పెద్దపల్లి-మంథని రహదారి వెంట నాటుతున్న అవెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలించారు. నాటిన మొక్కలకు చుట్టూ కంచెలు ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఏపీవో రమేశ్ బాబు, ఇండ్ల రమేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సీహెచ్ విజయ రమణారావు

## రోడ్డు పునరుద్ధరణకు చర్యలు

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 8: బ్రాహ్మణపల్లిలో రోడ్డు పునరుద్ధరణకు అధికారులు చర్యలు చేపట్టారు. గ్రామానికి చెందిన పిడుగు లింగయ్య అనే రైతు తన పట్టా భూమి రోడ్డులో కలిసిందంటూ పూర్వకాలం నుంచి గ్రామస్తులు నడుస్తున్న రహదారిని ఇటీవల దున్ని పొలంలో కలిపేసుకున్న విషయం తెలిసిందే. పంట చేలకు వెళ్లే రోడ్డును దున్నడంతో రైతులు, పక్కన పత్తి చేన్లలో నుంచి వెళ్లాల్సిన పరిస్థితి రాగా, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం కలెక్టర్ కోయహర్షకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రంగంలోకి దిగిన అధికారులు, రోడ్డును పునరుద్ధరణకు రంగం సిద్ధం చేశారు. అయితే ముందస్తుగా ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా ఏసీపీ కృష్ణ ఆదేశాల మేరకు బసంత్‌నగర్, పెద్దపల్లి పోలీసుల ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం ఎమ్మెల్యే విజయరమణారావు, ఏసీపీ కృష్ణ గ్రామానికి వెళ్లారు. పూర్వకాలం నుంచి రోడ్డు ఎలా ఉందో..? అలాగే ఉండనివ్వాలని సదరు రైతు, వారి కుంటుంబసభ్యులతో మాట్లాడి ఒప్పించారు.

**అది మా తాతల కాలం నాటి రోడ్డు..**

మా గ్రామం నుంచి పొలాలకు వెళ్లేందుకు మా తాత తండ్రుల నుంచే రోడ్డు ఉంది. దానినే సీసీ రోడ్డుగా కొంత దూరం వేసింద్రు. రోడ్డుకు ఇవతల పక్కన సర్వేనంబర్ 100లో 16 గుంటలు ఉంది. గత కొద్ది రోజుల క్రితం మా చేనుకు ఎదురుగా ఉండే రైతు పిడుగు లింగయ్య తమ పట్టా భూమిగా సర్వేలో తేలిందని దున్ని నాటు వేసిండు. అప్పటినుంచి రహదారిపై రాకపోకలు లేవు. రైతులు, కూలీలంతా మా పత్తి చేన్ల నుంచే పోతున్నరు. దీనిపైనే ఊరంతా కలిసిపోయి అధికారులకు జెప్పిండ్రు. ఇగనన్న రోడ్డుసౌకర్యం చేయాలే.

**విజయలక్ష్మి, మహిళారైతు, బ్రాహ్మణపల్లి, పెద్దపల్లి**

## పరామర్శ

మంథని, ఆగస్టు8: మంథని పట్టణంలోని దొంతులవాడకు చెందిన రాజలింగయ్య మరణించగా, బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. పార్థివ దేహంపై పూలు చల్లి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులున్నారు.

మంథని రూరల్, ఆగస్టు8: వెంకటపూర్‌లో మాజీ సర్పంచ్ అక్కపాక సమ్మయ్య మరణించగా, వారి పార్థివ దేహంపై పూలు చల్లి మాజీ ఎమ్మెల్యే నివాళులర్పించారు. సమ్మయ్య మృతిగల కారణాలను తెలుసుకొని కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులున్నారు.

## గురుకులంలో స్పాట్ అడ్మిషన్‌లు

జ్యోతినగర్(రామగుండం), ఆగస్టు 8: రామగుండంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం(బాలికలు)లో ఈ విద్యా సంవత్సరంకు గాను ఇంటర్మీయట్ ప్రథమ సంవత్సరం ప్రవేశానికి నేడు శుక్రవారం స్పాట్ అడ్మిషన్ చేపడుతున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఈ మాధవి తెలిపారు. విద్యార్థినులు రెగ్యులర్ పదోతరగతి పరీక్షలో ఉత్తీర్ణులైన వారు అర్హులుగా పేర్కొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసు దాడులు

సుల్తానాబాద్ రూరల్, ఆగస్టు 8: పేకాట స్థావరాలపై సుల్తానాబాద్ పోలీసులు దాడి చేశారు. ఎస్ఐ శ్రావణ్ కుమార్ వివరాలు వెల్లడించారు. పక్కా సమాచారం మేరకు మండలంలోని రేగడిమద్దికుంట శివారులోని పేకాట స్థావరంపై దాడి చేసినట్లు పేర్కొన్నారు. పలువురిని అరెస్టు చేసి, వారి నుంచి రూ. 9,600, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ఏఎస్ఐ తిరుపతి, కానిస్టేబుళ్లు రమేశ్, రాజు ఉన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠం

కాల్వశ్రీరాంపూర్,ఆగస్టు8: తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠమని కూనారం హెచ్ఈవో అరెల్లి లక్ష్మణ్ అన్నారు. మండలంలోని కూనారం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. గర్భిణులకు, బాలింతలకు వివరించారు. గర్భిణులకు సీమంతం తో పాటు, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెండ్లి రమ్య, అంగన్‌వాడీ టీచర్లు చంద్రకళ, వసంత, ఉప్పుల స్వరూప , వైద్య సిబ్బంది, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## ఆర్జీ-1 జీఎంగా లలిత్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

గోదావరిఖని, ఆగస్టు 8: సింగరేణి ఆర్జీ-1 జీఎంగా డీ లలిత్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు జీఎం కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం జీఎం జీడీకే ఓసీపీ 5 గనికి సంబంధించిన వ్యూ పాయింట్ వద్ద మ్యాప్‌ను పరిశీలించారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ఎస్ఓటూ జీఎం రామ్మోహన్, ఏజీఎం పర్సనల్ సీహెచ్ లక్ష్మీనారాయణ, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, అధికారులు బైద్య, చిలుక శ్రీనివాస్, చంద్రశేఖర్, శివ నారాయణ, ఆంజనేయప్రసాద్, కిరణ్ రాజ్‌కుమార్, ధనలక్ష్మి, వరప్రసాద్, నాగేశ్వర్‌రావు, ఎన్‌వీ రావు, ఉన్నారు.

## ఎక్స్‌గ్రేషియా చెక్కు పంపిణీ

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 8: గోదావరిఖని వన్‌టౌన్ కానిస్టేబుల్ పీ ప్రవీణ్ గుండెపోటుతో మృతిచెందాడు. అనతి భార్య అనూషకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ రూ. 5. 49 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును గురువారం అందజేశారు. ఈ మేరకు కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ మాట్లాడారు. పోలీసు సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటామని చెప్పారు.

**ఆర్మ్‌డ్ సిబ్బందికి రెయిన్ కోట్స్ పంపిణీ**

రామగుండం కమిషనరేట్‌లో పనిచేస్తున్న ఆర్మ్‌డ్ సిబ్బందికి పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాస్ రెయిన్ కోట్స్ అందజేశారు. క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది సంక్షేమం దృష్ట్యా వర్షాకాలంలో రెయిన్ కోట్స్ అందజేస్తున్నట్లు సీపీ తెలిపారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో అశోక్‌కుమార్, సూపరింటెండెంట్ సంధ్య, రామగుండం పోలీసు కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట్ల పోచలింగం ఉన్నారు రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు దామోదర్, కన్న మధు, మల్లేశం, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## భూపతిపూర్ శివారులో ఇసుక డంప్ సీజ్

సుల్తానాబాద్ రూరల్, ఆగస్టు 8: భూపతిపూర్ శివారులో 20 ట్రాక్టర్ల ఇసుక డంప్‌ను గురువారం సీజ్ చేసినట్లు తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సీజ్ చేసిన దాదాపు 20 ట్రాక్టర్ల ఇసుకను లారీల ద్వారా తహసీల్ కార్యాలయానికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ఇసుక డంప్‌కు సంబంధించిన వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## యువతి వివాహానికి సాయం

పెద్దపల్లి, ఆగస్టు8: లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో పేదింటి అమ్మాయి వివాహానికి సాయం అందించారు. చందపల్లిలోని నిరుపేద కుటుంబానికి చెందిన చిట్టవేన కనకలక్ష్మి భర్త గతంలో మరణించాడు. ఆమె మూడో కుమార్తె రమ్య పెండ్లి ఖర్చుల కోసం క్లబ్ సభ్యులు పోగు చేసిన రూ. 14వేలు గురువారం ఆ కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వేల్పుల రమేశ్, సెక్రటరీ బోడకుంట రాంకిషన్, ట్రెజరర్ మీసాల సత్యనారాయణ, సీనియర్ సభ్యులు పాల్గొన్నారు.

## వాగ్దానాలు అమలు చేయాలి

పెద్దపల్లి, ఆగస్టు 8: కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలు అమలు చేసే దాకా ఉద్యమించాని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కమిటీ ఆధ్వర్య